క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

నరసన్నపేట: ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా పని చేయాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. ఉర్లాం పంచాయతీ పరిధిలోని మతలబుపేటలో ఓ రైతు పొలంలో ఉపాధి నిధులతో వేసిన హార్టీకల్చర్ క్రాప్‌ను, బడ్డవానిపేటలో కాలువ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ మాట్లాడుతూ పనులు నాణ్యంగా జరిపించాలని, సుస్థిర ఆస్తులను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి నిధులతో పండ్ల తోటల పెంపకానికి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మునగ చెట్లు పెంపకంతో లాభం వస్తుందన్నారు. ఉపాధి ఏపీఎం యుగంధర్, ఈసీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ వితరణ



వైద్యులకు ఫ్రీజర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, అంధవరపు సూరిబాబు

పాతపట్నం: స్థానిక సామాజిక ఆస్పత్రి (సీహెచ్‌సీ)కి ఫ్రిజర్‌ను రాజా రమేష్, ఎస్‌ఐ మహమ్మద్ యాసిన్‌తోపాటు 18 మంది కళింగ వైశ్యులు వితరణగా ఇచ్చారు. ఫ్రీజర్‌ను రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో వైద్యులకు అందజేశారు. రెడ్డి శ్రావణ్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అర్జునుడు, తాతయ్యలు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, కార్యదర్శి జి.రాము, ఎంఈఓ శ్రీధర్, బి.గోవిందరాజులు, ఎస్.మధుబాబు, జనార్దనరావు, వైద్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత

పొందూరు: మండలంలోని మజ్జిలిపేట గ్రామానికి చెందిన గురుగుబెల్లి జనార్దనరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ సన్యాసమ్మ శనివారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందించారు. సరుబుజ్జిలి: మండలంలోని నందికొండ కాలనీకి చెందిన ఇల్లాకుల ఆసిరయ్య అనారోగ్యంతో శ్రీకాకుళం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ ముచ్చేటి సుస్మిత శనివారం ఆస్పత్రికి వెళ్లికి ఈయనకు సంబంధించిన దివ్యాంగుల పింఛన్‌ను అందించారు.

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



బగడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మామిడి శ్రీకాంత్

మెళియాపుట్టి: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని జాడుపల్లి, బాణాపురం, గుమ్మడ గ్రామాల్లో శనివారం పర్యటించారు. ప్రజలను కలిసి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పేదవాడు గౌరవంగా జీవించాలన్నా.. తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. అనంతరం పలువురిని పరామర్శించారు. వైస్ ఎంపీపీ ఆదినాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: అగ్ని ప్రమాద బాధితుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం అగ్ని ప్రమాదం కారణంగా లక్ష్మీనర్సుపేట గ్రామంలో కొట్ని వైకుంఠరావుతోపాటు మరో ముగ్గురు వ్యాపారుల షాపులు కాలిపోయాయి. బాధితులను ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఉప తహసీల్దారు రశీద్ ఆహ్మద్‌కు సూచించారు. పరామర్శించిన వారిలో యువనాయకులు రెడ్డి శ్రావణ్ కుమార్, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, స్థానిక సర్పంచ్ ముగడ దివాకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు ముగడ జానార్దన, ఆశోక్ పాణిగ్రహి తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

హిరమండలం: మండలంలోని న్యూ బ్యారేజీ సెంటర్‌లో కొత్తూరు సీఐ ఆర్.గోపాలరావు, స్థానిక ఎస్సై జి.నారాయణస్వామి శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. రహదారి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఆసరాగా నిలిచాం.. ఆశీర్వదించండి

- పేదవారికి సాయం చేసేందుకు పార్టీలతో పనిలేదు
- సీఎం జగన్ సిద్ధాంతం ఇదే..
- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



పోలాకి: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: రాష్ట్రంలోని అన్నివర్గాలకు ప్రభుత్వం తరఫున 'ఆసరా'గా నిలిచాం.. మళ్లీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కోరారు. గుప్పెడుపేటలో మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు అధ్యక్షతన శనివారం నిర్వహించిన నాలుగో విడత ఆసరా సమావేశంలో పాల్గొన్నారు. నాలుగో విడతలో మండలంలోని 1728 సంఘాల్లోని 19,600 మంది సభ్యులకు రూ.9.74 కోట్ల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదోడికి సహాయం చేసే విషయంలో రాజకీయాలతో, పార్టీలతో సంబంధం లేదని, వారి అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వమే తోడ్పాటు అందిచాలన్నదే సీఎం జగన్ నమ్మిన సిద్ధాంతమన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధితోనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ ముద్దాడ దమయంతి, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కణితి అరుణకుమారి, రాష్ట్ర నృత్య అకాడమీ డైరెక్టర్ లండ యర్రయ్య, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, ఏపీఎం రాజారావు, వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, వైస్ ఎంపీపీలు కోట అప్పారావు, కలగదండు తాతారావు, పార్టీ నాయకులు రెంటికోట త్రినాథరావు, చింతు రాఘవరావు, మజ్జి రమణమ్మ, నందుపల్లి పైడితాత, తులే పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా జగనన్న..

సారవకోట: మహిళా సంఘాల సభ్యులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుడితి గ్రామంలో శనివారం నిర్వహించిన నాల్గో విడత ఆసరా సంబరాల్లో పాల్గొన్నారు. మండలంలోని 1047 సంఘాల్లోని 10,877 మంది మహిళలకు రూ.6,24,01,869 చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ స్వర్ణయుగం నడుస్తోందన్నారు. ఎన్నికల వేళ పార్టీలన్నీ జతకడుతున్నాయన్నారు. ఈ సమయంలో మహిళలే జగనన్నకు అండగా నిలవాలన్నారు. మహిళాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని ఉద్దేశంలో ప్రతీ సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అందజేస్తున్నారన్నారు. మహిళల పేరుతో అందజేశామని, ప్రస్తుతం అన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు సంక్షేమం, అభివృద్ధి గుర్తుకువస్తాయన్నారు. అన్ని పార్టీలు ఏకమై రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని, వైఎస్సార్‌సీపీ మాత్రమే పొత్తు లేకుండా సింగిల్‌గా ఎన్నికల బరిలోకి దిగుతుందన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, పార్టీ ప్రచార కార్యదర్శి నిక్కు రాజశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు బాబూరావు, సాధు సతీష్, బాడాన కృష్ణారావు, పార్టీ నాయకులు నిక్కు కృష్ణారావు, బోర శ్రీరామూర్తి, కింజరాపు ధర్మారావు, యాళ్ల శ్యామసుందరరావు, మెండ సూర్యనారాయణ, తాడేల రామదాస్, వెలమల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హిరమండలం: నవరత్నాల్లో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పాతటప్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. హిరమండలం సచివాలయం-3 సమీపంలో వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాలుగో విడతలో మండలంలోని 797 డ్వాక్రా సంఘాల్లో 8434 మంది సభ్యులకు రుణమాఫీ కింద రూ.4.22 కోట్ల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వడానికి అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. మహిళలతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీఓ స్వరూపరాణి, ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ వి.బాలరాజు, ఎల్ఎన్‌పేట ఎంపీపీ ఆర్.జ్యోతిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు వంగపల్లి చిన్నారావు, విష్ణుప్రసాద్ పండా, అల్లు కృష్ణారావు, యందవ ప్రసాద్, వి.చింజీవులు, ఎం.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



సారవకోట: ఆసరా కార్యక్రమానికి హాజరైన మహిళలు

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



పొందూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పొందూరు: అభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తోలాపిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, సర్పంచ్ పప్పల చిన్నయ్యమ్మ, పప్పల రాధాకృష్ణ, దుంపల శ్యామలరావు, పప్పల రమణమూర్తి, బొనిగి సింహాచలం, దుంపల లక్ష్మణరావు, దుంపల సీతారాం, పొన్నాడ గణపతిరావు, గురుగుబెల్లి యువరాజు, పాత్రుని చిన్నబాబు, గురుగుబెల్లి నారాయణరావు, పప్పల తవిటినాయుడు, పప్పల జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.



బూర్జ: సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న చిరంజీవినాగ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బూర్జ: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. కొల్లివలస సచివాలయం పరిధి చీడివలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలించిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. హిరమండలం సచివాలయ-1 నూతన కార్యాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతకి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరుతున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తమదేనన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నవరత్నాల లోగో

ఆకట్టుకున్న నవరత్నాల లోగో

సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బడే సుసన్న గ్రామ వలంటీర్ల సహాయంతో వేసిన నవరత్నాల పథకం లోగో పలువురిని ఆకట్టుకుంది. వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

నేడు నరసన్నపేటలో ఆసరా సంబరాలు

నరసన్నపేట: స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉదయం ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మహిళలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని కోరారు.

అచ్చెన్నా.. మీ పార్టీ పరిస్థితి చూసుకో

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ముందు తమ పార్టీ పరిస్థితి చూసుకోవాలని, రాష్ట్రమంతటా అభ్యర్థులను ప్రకటించి అప్పుడు మాట్లాడాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హితవుపలికారు. ఆయన శనివారం గుప్పెడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఇటీవల టెక్కలిలో పర్యటించిన అచ్చెన్నాయుడు ప్రభుత్వంపైనా, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిల ప్రకటనపైనా చేసిన వ్యాఖ్యలపై కృష్ణదాస్ స్పందించారు. సీఎం జగన్ నేతృత్వంలో తాము ఎప్పుడో ఎన్నికలకు సిద్ధమయ్యామని, ఇక ఎవరితో వెళ్తారో, ఎన్ని సీట్లకు పోటీ చేస్తారో తేల్చుకోవాల్సింది మీరేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూడాలంటే గతంలో మీరు పట్టించుకోకుండా వదిలేసిన పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఆస్పత్రులకు వెళ్లాలని సూచించారు. ఇంకా కావాలంటే సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పాలశీతల కేంద్రాలకు వెళ్లాలన్నారు. కృష్ణదాస్ తో పాటు డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, మండలపార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు ఉన్నారు.



గుప్పెడుపేట పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

కులమతాలకు అతీతంగా పాలన

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: కులాలు, మతాలకు అతీతంగా పాలన అందిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, తెలగ కులస్తుల సంక్షేమ సంఘాలకు సామాజిక భవనాల నిర్మాణాలకు వారి అభ్యర్థన మేరకు స్థలాలను కేటాయించి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పట్టాలను అందజేశారు. అలాగే ఆమదాలవలస మండలంలోని ఆర్‌అండ్ ఆర్ కాలనీలో నివాసానికి అనువుగా ఉన్న భూమిని గుర్తించి 26మంది పేద లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. అన్ని వర్గాలవారు సోదర భావంతో కలిసిమెలిసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సామాజిక భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసేలా చూడాలని ఆయా కుల సంఘాల ప్రతినిధులకు ఆయన సూచించారు. అడిగిన వెంటనే సామాజిక భవనానికి అవసరమయ్యే స్థలాన్ని కేటాయించేలా కృషి చేసిన స్పీకర్ ఆయా సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

తాగునీటిబోరు ప్రారంభం

కొత్తూరు: వైశ్యుల కోసం కేటాయించిన శ్మశాన వాటిక వద్ద రూ.లక్షతో తవ్వించిన తాగునీటి బోరును స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ రామకృష్ణ, జనార్దన శనివారం ప్రారంభించారు. బోరు లేకపోవడంతో దహన సంస్కరణల సందర్భంగా అవస్థలు పడుతున్నట్లు వైశ్య సంఘం ప్రతినిధులు సర్పంచ్ పడాల కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకుడులక్ష్మణరావుకు విన్నవించారు. దీనిపై స్పందించిన సర్పంచ్ బోరు తవ్వేందుకు పంచాయతీ నిధులు కేటాయించారు.

సంక్షిప్తంగా..

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కొత్తూరు: కర్లెమ సమీపంలోని బడిగాం కూడలి వద్ద వ్యాన్‌లో 11 పశువులను అక్రమంగా తరలిస్తుండగా స్థానిక ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందిలో కలిసి శనివారం పట్టుకున్నారు. పశువులను మందసలోని గోశాలకు తరలించారు. పశువులను ఒడిశా రాష్ట్రం గుణుపూర్ నుంచి విజయనగరం జిల్లాకు అక్రమంగా తరలిస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు. విజయనగరం జిల్లా గరవిడి పట్టణానికి చెందిన కొబ్బ అప్పన్న, వెంక శ్రీనివాసరావు, గుర్ల గ్రామానికి చెందిన గురజ చిన్నారావుపై కేసు నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట-చింతలబడవంజ గ్రామాల మధ్యలో అలికాం-బత్తిలి (ఏబీ) రోడ్డుపై శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో బాలుడుకి గాయాలయ్యాయి. తురకపేట సమీపంలోని పునరావాస కాలనీలో ఉంటున్న ఆరేళ్ల బాలుడు తన తండ్రితోపాటు నడుచుకుంటూ వెళుతున్నాడు. వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు బాలుడిని ఢీకొట్టి పొలాల్లోకి దూసుకుపోయింది. గాయపడిన బాలుడుని మరో కారులో జెమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జెమ్స్ సిబ్బంది సమాచారం మేరకు సరుబుజ్జిలి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

తహసీల్దార్ హత్య దారుణం

హిరమండలం: విశాఖపట్నంలో తహసీల్దార్ ఎస్.రమణయ్య హత్య దారుణమని స్థానిక ఉప తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. తహసీల్దార్ హత్యను నిరసిస్తూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.

తాగునీటి బోరు ఏర్పాటు

బూర్జ: తోటవాడ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి బోరు ఏర్పాటు చేసినట్లు మాజీ ఏఎంసీ చైర్మన్, సచివాలయ మండల కమిటీ కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు అన్నారు. పాఠశాలలో ఉన్న బోరు శిథిలం కావడంతో.. కొత్త బోరు మంజూరు చేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి తీళ్లామన్నారు. జెడ్పీ అధికారులతో స్పీకర్ మాట్లాడి తక్షణమే తాగునీటి బోరు మంజూరు చేయించారన్నారు. స్పీకర్‌కు గ్రామస్తులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ సూర ఆనందరావు, పాఠశాల హెచ్ఎం రవిసుధాకర్, సచివాలయ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

పాతపట్నం: రైతులు ప్రకృతి వ్యవసాయం సాగుచేసుకుంటే ఎంతో ఉపయోగంగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శనివారం ప్రదర్శన నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, కార్యదర్శి జి.రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, వైస్సార్‌సీపీ నాయకులు పనుకు మోహన్, పద్మ నేతాజీ, టంకాల సుధ, ఎస్.శ్రీనివాసరావు, పడాల రంజిత్, జక్కర ఉమ, మజ్జి వరదరాజులు, రైతులు పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న ప్రకటనపై హర్షం

నరసన్నపేట: మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నాయకుడు అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడాన్ని అఖిల భారత శిష్టకరణ సంఘం కార్యదర్శి సదాశివుని రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ దేశంలో పటిష్టంగా ఉందంటే దానికి కారణం ఆయన చేపట్టిన రథ యాత్రేనన్నారు. భారతరత్నకు అన్ని విధాలా అర్హులన్నారు.